క్లుప్తంగా

బాడ్మింటన్‌లో క్రీడాకారిణుల ప్రతిభ



బాడ్మింటన్‌లో ప్రతిభ చాటిన క్రీడాకారిణులు

చీమకుర్తి: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో భాగంగా సంతనూతలపాడు మండలం మైనంపాడు ప్రభుత్వ హైస్కూలుకు చెందిన క్రీడాకారిణులు షటిల్ బాడ్మింటన్ విభాగంలో ప్రతిభ చాటారు. గురువారం సంతనూతలపాడు జిల్లాపరిషత్ హైస్కూలులో జరిగిన నియోజకవర్గ స్థాయిలో మైనంపాడుకు చెందిన యశోద, లావణ్య ద్వితీయ స్థానంలో నిలిచారు. పీఈటీ రవికుమార్‌ను క్రీడాకారిణులను హైస్కూలు సిబ్బంది అభినందించారు.

జగనన్న పాలనలో కళాకారులకు ఆదరణ

నాగులుప్పలపాడు: డప్పు, చెప్పు కళాకారులకు ఆదరణ, అందిస్తున్న సామాజిక పింఛను ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వం అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ లేబర్ బోర్డు మెంబర్ పెద్దిపోగు కోటేశ్వరరావు అన్నారు. డప్పు, చెప్పు కళాకారులతో గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పెద్దిపోగు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న పింఛన్ పెంపు సంబరాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాసేవ కాంక్షతో మొదలుపెట్టిన తన రాజకీయ ప్రయాణంలో అర్హత ఉన్న ఎంతో మందికి చర్మకారుల పింఛన్ అందించడానికి కృషి చేశానన్నారు. రాబోవు రోజుల్లో అబద్ధపు నాయకుల మాటలు నమ్మకుండా మనందరి మేలుకోరే జగనన్నను తిరిగి మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయమణి, వివిధ మండలాల బప్పు, చర్మకార వృత్తుల పింఛన్ కళాకారులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



మాటాడుతున్న రాజ్యసభ సభ్యుడు నాభం రభియా



మద్దిపాడులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ జీవీ రమణారావు



నాగులుప్పలపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న తహశీల్దార్

ఒంగోలు సిటీ: జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్య ఉద్దేశం దేశంలోని పౌరులకు ఓట్ల పట్ల అవగాహన కల్పించడమని విశ్రాంత రీజనల్ జాయింట్ డైరెక్టర్ కరణం రాఘవరావు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య అన్నారు. గురువారం ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి కార్యాలయ సిబ్బందిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ పౌరులంతా ఓటు హక్కు వినియోగించుకోవడమే కాక, ఓటర్ల దినోత్సవం వల్ల దేశంలోని పౌరులను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహిస్తోందన్నారు. దేశంలో తొలిసారిగా 2011 జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నారని తెలిపారు. దేశంలోని యువతను ఓటు వేయమని ప్రోత్సహించడం, ఓటరు జాబితాలో కొత్త ఓటర్లను చేర్చడం, జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాసులు, ఇమ్మానియేలు, శాంసన్, కృష్ణవేణి, అనిల్‌బాబు, శివకుమారి, మృదుల్ కుమార్, స్మైలీ పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో గురువారం ఓటర్ల దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలేజీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగంపై ఆన్‌లైన్ ద్వారా ప్రధాని నరేంద్రమోదీ ప్రసంగాన్ని విద్యార్థులు వీక్షించడం ద్వారా అనేక విషయాలపై అవగాహన పొందారన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా మెలుగుతూ ఓటును దేశ భవిష్యత్తు కోసం వినియోగించాలని గౌరవ చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్ అన్నారు. నూతనంగా ఓటు హక్కును కలిగిన యువత దానిని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై రైజ్ విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి టంగుటూరు తహసీల్దారు కె.సంజీవరావు చేతులమీదుగా విజేతలకు సర్టిఫికెట్లు ఇప్పించారు. కాలేజీ డైరెక్టర్ ఏవీ భాస్కరరావు, రైజ్ గాంధీ ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ సుబ్రహ్మణ్యం, ఎన్ఎస్ఎస్ కార్యదర్శి సూదులగుంట సంపత్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: భారత దేశం ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకుందని.. కనుక ఓటు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోసుకోవాలని తహసీల్దార్ బీవీ రమణారావు పిలుపునిచ్చారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సం సందర్భంగా గురువారం ఓటర్లపై అవగాహన ర్యాలీ, ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు కలిసి బస్టాండ్ సెంటర్ వరకు ఓటు అనే ఆయుధం ప్రతి ఒక్కరూ వేయాలని నినాదాలు చేశారు. తహీల్దార్ మాట్లాడుతూ దేశంలో 142 కోట్ల జనాభాలో సగటున 29 వయస్సు గల అత్యధిక యువకులున్నారని, దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని.. మంచి వ్యక్తులకు ఓటు వేసి సరైన నాయకుడును ఎన్నుకోవాలని సూచించారు. నిజాయితీ, నిష్పక్షపాత వ్యక్తి, సామాజిక స్ఫూర్తి, భవిష్యత్ పట్ల దార్శనికత ఉండే మంచి లక్షణాలు కలిగిన నాయకులను ఎన్నుకోవాలని వివరించారు. 1 జనవరి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన వయస్సు కలిగిన వ్యక్తులకు ఓటుకు నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఎస్సై బి.సాంబశివరావు, సుబ్బారావు, రెవెన్యూ సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

ఒంగోలు సెంట్రల్: ఓటు వేసే హక్కు ప్రతి పౌరుని కర్తవ్యమని రాజ్యసభ సభ్యుడు నాభం రబియా అన్నారు. భారతీయ యువమోర్చ ఆధ్వర్యంలో గురువారం ఇందిరాప్రియదర్శిని కాలేజీలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు రాజ్యసభ సభ్యుడు నాభం రబియా మాట్లాడుతూ ఓటు హక్కుతో నేటికీ భారత దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ పటిష్ట స్థితిలో ఉందన్నారు. ఓటు హక్కు పొందిన యువకులు దేశ భద్రత కోసం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర అధికార ప్రతినిధి లంకా దినకర్, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ శివా రెడ్డిలు సందేశం ఇచ్చారు. పువ్వాడి దామోదర్ ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. బాపట్ల ఇన్‌చార్జి క్రిష్టారెడ్డి, రాష్ట్ర నాయకులు ఈదర మోహన్, తోగంటి శ్రీనివాసరావు, అశోక్, నరేష్, నాగేశ్వరరావు, కొమ్మి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆన్‌లైన్ సందేశం వినిపించారు.

ఓటు హక్కుతో మెరుగైన ప్రజాస్వామ్యం

మద్దిపాడు: ఓటు హక్కుతో మెరుగైన ప్రజాస్వామ్య సాధ్యమవతుందని అధికారులు పేర్కొన్నారు. గురువారం ఓటర్ల దినోత్సవం సందర్భంగా మద్దిపాడు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఎంఈవో కార్యాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఆశా జ్యోతి మాట్లాడుతూ 14వ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు నమోదు కాని వారు ఎవరైనా ఉంటే వారు నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో కానీ ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌లోకానీ బూత్ లెవల్ అధికారుల వద్ద కానీ అర్హత కలిగిన వారు వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటర్ల నమోదు ప్రక్రియ సైట్ ఓపెన్‌గా ఉన్న రోజుల వరకూ జరుగుతుందన్నారు. కాబట్టి సైటు ఉన్నంత కాలంలోనే అర్హత కలిగిన అభ్యర్థులు తమ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ర్యాలీ అనంతరం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును అమ్ముకోకుండా స్వతంత్రంగా వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ క్యార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు పలువురు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటుపై అవగాహన కలిగిఉండాలి..

నాగులుప్పలపాడు: వయోజనులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి ఆ ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ సుజన్ కుమార్ అన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం నాగులుప్పలపాడులో జాతీయ ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుజన్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు నమోదు చేసుకోవాలని రాజ్యాంగబద్ధంగా వారికున్న హక్కులను సద్వినియోగం చేసుకోవడానికి బీఎల్వోలు తప్పకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ నందయ్య, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు

పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండాలి

- అధికారులకు ఆదేశించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు సబర్బన్: నగరంలో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. స్థానిక ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కౌన్సిల్ హాలులో గురువారం సాయంత్రం నగర పాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య వార్డు సెక్రటరీలు, అధికారులతో బాలినేని సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ నగరంలో కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యంపై ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై అలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చూసుకోవాలన్నారు. ఒంగోలు నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్లు వేమూరి సూర్యనారాయణ, వెలనాటి మాధవ రావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

కాలువ మార్గం మూసివేత



అడ్డుగా గోడ నిర్మించిన ఆసవాళ్లు

ఒంగోలు రూరల్: రూరల్ లోని ముక్తినూతలపాడు చెరువులకు నీరు వెళ్లేందుకు 15 అడుగుల కాలువ మార్గాన్ని దశాబ్దాల క్రితం రైతులు దానంగా ఇచ్చిన మార్గాన్ని మూసివేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలో ఉన్న జంట చెరువులు గ్రామంలోని చెరువుకు నీటిని సాగర్‌మేజర్ నీటి కాలువ నుంచి తరలించేందుకు గతంలో నీటి మార్గాన్ని వదిలినట్లు గ్రామ పంచాయతీ రికార్డులు తెలియజేస్తున్నాయని వైఎస్సార్ సీపీ కన్వీనర్ రాయపాటి అంకయ్య తెలిపారు. గత కొన్నేళ్లుగా ఇదే మార్గంలో కార్పొరేషన్ అధికారులు అంతకు ముందు మండల స్థాయి అధికారులు నీటిని తరలించినట్లు స్థానికులు తెలిపారన్నారు. అయితే అధికారులకు గానీ, గ్రామ పెద్దలకు గానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్థానిక రియల్ ఎస్టేట్ వ్యాపారి అడ్డుగా గోడను నిర్మించడం గ్రామస్తులను విస్మయానికి గురిచేసింది. దీంతో అధికారులకు సమాచారం ఇచ్చిన అనంతరం కాలువ బాటను తొలగించినట్లు అంకయ్య తెలిపారు. ఈ విషయంపై నగర కమిషనర్ వెంకటేశ్వరరావు, ప్లానింగ్ ఇంజనీరింగ్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. రానున్న వేసవిలో దాహార్తి తీర్చేందుకు సాగర్ కాలువ నుంచి చెరువుల వరకు ఆక్రమణ తొలగించి మార్గాన్ని ఏర్పాటు చేయాలని వైఎస్సార్ సీపీ 16 డివిజన్‌ల కన్వీనర్, ఒంగోలు రూరల్ కన్వీనర్ రాయపాటి అంకయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్ర పోటీలు

ఒంగోలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు గురువారం ముగిశాయి. స్థానిక మినీ స్టేడియంలో బుధవారం బ్యాడ్మింటన్ పోటీలు ముగియగా గురువారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. మరో వైపు స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన జట్లు నెల 31 నుంచి ఒంగోలులో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. జిల్లాలోని 8 నియోజకవర్గాల నుంచి ప్రతి ఆట నుంచి 8 టీములు పాల్గొంటాయి. దాదాపు 912 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. అయితే వీరంతా ఒకేసారి రావడం వల్ల వసతి సౌకర్యం కష్టమని భావించి ఏ క్రీడను ఎప్పుడు నిర్వహించాలనే ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని జిల్లా క్రీడాభివృద్ధి శాఖ అధికారి జి.రాజరాజేశ్వరి తెలిపారు.



ఒంగోలు మండలం, సర్వేరెడ్డిపాలెం సచివాలయం, మారుతీనగర్ జట్లు



ఒంగోలు అర్బన్ పీర్లమాన్యం వార్డు సచివాలయం, కొత్తపట్నం సచివాలయ జట్లు

పురుషులు విజేతలు: వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సచివాలయాల జట్లు

కబడ్డీ: రాజుపాలెం (కొత్తపట్నం), బాలాజీరావుపేట (ఒంగోలు అర్బన్), చింతాయిగారిపాలెం (ఒంగోలు రూరల్)

వాలీబాల్: గమళ్లపాలెం (కొత్తపట్నం), సర్వేరెడ్డిపాలెం (ఒంగోలు రూరల్), త్రోవగుంట (ఒంగోలు అర్బన్)

ఖోఖో: గమళ్లపాలెం (కొత్తపట్నం), గుండాయపాలెం (ఒంగోలు రూరల్), త్రోవగుంట (ఒంగోలు అర్బన్)

క్రికెట్: కొత్తపట్నం, పీర్లమాన్యం (ఒంగోలు అర్బన్), కరవది (ఒంగోలు రూరల్)

బ్యాడ్మింటన్: శ్రీనగర్ కాలనీ (ఒంగోలు అర్బన్), కొత్తపట్నం, కోటవీధి (ఒంగోలు అర్బన్)

మహిళా విజేతలు: వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన సచివాలయాల జట్లు

కబడ్డీ: పల్లెపాలెం (కొత్తపట్నం), గుడిమెళ్లపాడు (ఒంగోలు రూరల్), మారుతీనగర్ (ఒంగోలు అర్బన్)

వాలీబాల్: కొత్తపట్నం 2, రాజీవ్‌నగర్ (ఒంగోలు అర్బన్), కరవది (ఒంగోలు రూరల్)

ఖోఖో: మడనూరు (కొత్తపట్నం), దేవునిచెరువు (ఒంగోలు అర్బన్), లంబాడీవీధి (ఒంగోలు అర్బన్)

క్రికెట్: కొత్తపట్నం, త్రోవగుంట (ఒంగోలు అర్బన్), రాజీవ్‌నగర్ (ఒంగోలు అర్బన్)

బ్యాడ్మింటన్: రాజాపానగల్ రోడ్డు 2 (ఒంగోలు అర్బన్), గుడిమెళ్లపాడు (ఒంగోలు అర్బన్), కొత్తపట్నం

వాసుదేవరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు



కొత్తపట్నం: ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యావరేజ్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసుదేవరెడ్డిని విజయవాడ కార్యాలయంలో గురువారం కొత్తపట్నం మండల వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కలిశారు. ఆయన పుట్టిన రోజు పురస్కరించుకుని పుష్పగుచ్ఛాలు అందించారు. పురిణి శ్రీనివాసరెడ్డి, పురిణి మస్తాన్‌రెడ్డి, ఆట రాంబాబు, వేణు, అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ధర్నా

చీమకుర్తి: పెన్షనర్ల డిమాండ్‌లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చీమకుర్తి రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. 11వ పీఆర్సీ బకాయిలను చెల్లించాలని, అడిషనల్ క్వాంటం విధానాన్ని అమలు చేయాలని, డీఆర్ బకాయిల చెల్లింపుతో పాటు మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మర్రి లక్ష్మీనారాయణ, బండ్ల డేవిడ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

పండుగలా ఆడుదాం ఆంధ్రా పోటీలు



క్రీడాకారులకు బహుమతులిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

- బహుమతులు పంపిణీ చేసిన మంత్రి నాగార్జున

చీమకుర్తి: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగలా జరుగుతున్నాయని సాంఘిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. గురువారం చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలు ప్రాంగణంలో సంతనూతలపాడు నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన పలు క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నాగార్జున చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలతో గ్రామస్థాయి నుంచి నైపుణ్యం కలిగిన క్రీడాకారులు తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం వచ్చిందుకు సంతోషంగా ఉందన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, చదువుతో పాటు క్రీడలకు పాఠశాలల్లో ప్రాధాన్యతను ప్రభుత్వం ఇస్తుందని చెప్పేందుకే ఈక్రీడాపోటీలన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందించారు.

విజేతల వివరాలు..

నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన క్రికెట్‌లో సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి వరుసగా మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఖోఖోలో సంతనూతలపాడు, నాగులుప్పలపాడు, చీమకుర్తి మండలాలకు చెందిన జట్లు మొదటి మూడు స్థానాలలో, బాడ్మింటన్‌లో చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు జట్టు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

కబడ్డీలో చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు జట్లు మొదటి మూడు స్థానాల్లో, వాలీబాల్‌లో నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు జట్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, మాజీ చైర్మన్ చల్లా అంకులు, కమిషనర్ ఫజులుల్లా, కౌన్సిలర్‌లు పాటిబండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, సొసైటీ ప్రెసిడెంట్ గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు. సంతనూతలపాడు జిల్లాపరిషత్ హైస్కూలులో జరిగిన నియోజకవర్గంస్థాయి బాడ్మింటన్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఎంపీడీఓ కే.రాఘవేంద్ర చేతులు మీదుగా బహుమతులను అందించారు. ఈనెల 29న చీమకుర్తిలో ముగింపు వేడుకలను నిర్వహిస్తారని ఎంపీడీవో తెలిపారు.

ఘనంగా బాలికా దినోత్సవం

ఒంగోలు: స్థానిక డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ప్రకాశవంతమైన రేపటికోసం అనే అంశాన్ని తీసుకుని బాలికా దినోత్సవం జరిగింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.కళ్యాణి మాట్లాడుతూ ఆడపిల్ల అభివృద్ధి చెందడం ఎలా అనే అంశాన్ని వివరించారు. ఐక్యు ఎస్‌సీ కోఆర్డినేటర్ పి.కుసుమకుమారి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక నేపథ్యాలతో సంబంధం లేకుండా ఎలా అభివృద్ధి చెందాలో వివరించారు. డబ్ల్యూసీ కన్వీనర్ పి.ఇందిర, నోడల్ సెంటర్ అధినేత డాక్టర్ డి.కళ్యాణి ఉన్నారు.